గంగపుత్ర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కార్పొరేషన్, జనవరి 19: తెలంగాణ బెస్త గంగపుత్ర జిల్లా పట్టణ సంఘం రూపొందించిన క్యాలెండర్‌ను మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ కార్పొరేటర్ తోట రాములు, సంఘ జిల్లా అధ్యక్షుడు కూర ధర్మరాజు, ప్రధాన కార్యదర్శి డోలీ రాజన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడప బాలకిషన్, సంఘం పట్టణాధ్యక్షుడు పావన కృష్ణ, కార్యదర్శి మర్రి జనార్దన్, నాయకులు చల్లూరు మధునయ్య, వరాల శంకర్, కూర పురుషోత్తం, పాక రమేశ్, పారువెల్లి శ్రీనివాస్, మోసం రామమూర్తి, కట్కూరు ధర్మయ్య, పెద్దపల్లి రవీందర్, గడప అజయ్, శివకుమార్, గంగమాత ఆలయ కమిటీ సభ్యులు గడప సత్యనారాయణ, పద్మ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

21, 22 తేదీల్లో వార్డు సభలు

కార్పొరేషన్, జనవరి 19: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు తదితర సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ఇందిరమ్మ వార్డు సభలను నగరపాలక సంస్థ పరిధిలో ఈనెల 21, 22 తేదీల్లో నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి ఆయా డివిజన్ల వారీగా సభ నిర్వహించే ప్రాంతాలను అధికారులు గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించే సభలకు ప్రజలు హాజరుకావాలని కోరారు. డివిజన్ల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 21న ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు ఒకటో డివిజన్‌కు సంబంధించి జడ్పీహెచ్ఎస్ స్కూల్ తీగలగుట్టపల్లిలో, 3వ డివిజన్‌లో కిసాన్‌నగర్‌లోని జమ్మిగద్దె హనుమాన్ దేవాలయం వద్ద, 5వ డివిజన్‌లో బాంబే స్కూల్ వద్ద, 7వ డివిజన్‌లో హౌసింగ్‌బోర్డులోని వెజిటేబుల్ మార్కెట్ వద్ద, 9వ డివిజన్‌లో అలకాపురి పార్కు వద్ద, 11వ డివిజన్‌లో ప్రాథమిక హెల్త్ సెంటర్ వద్ద, 13వ డివిజన్‌లో రామచంద్రపూర్‌కాలనీలో హనుమాన్ దేవాలయం వద్ద, 15వ డివిజన్‌లో సాయిబాబా దేవాలయం వద్ద ఉన్న మహిళా సంఘ భవన్‌లో, 17వ డివిజన్‌లో వికలాంగుల కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో, 19వ డివిజన్‌లో అంబేద్కర్ భవన్‌లో, 21వ డివిజన్‌లో గ్రామ పంచాయతీ కార్యాలయం, 23వ డివిజన్‌లో సుభాష్‌నగర్ మహిళా భవన్‌లో, 25వ డివిజన్‌లో ప్రజాభవన్, మైత్రి కన్వెన్షన్, 27వ డివిజన్‌లో ఎడ్యుకేర్ స్కూల్, 29వ డివిజన్‌లో మంగళివాడ చౌరస్తా వద్ద, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు రెండో డివిజన్‌లో తీగలగుట్టపల్లిలోని పోచమ్మ దేవాలయం ఏరియా, 4వ డివిజన్‌లో గల్ఫ్ స్కూల్ వద్ద, 6వ డివిజన్‌లో జిల్లా వజ్రమ్మ ఫంక్షన్ హాల్‌లో, 8వ డివిజన్‌లో మున్సిపల్ వార్డు కార్యాలయంలో, 10వ డివిజన్‌లో కట్ట రాంపూర్‌లోని ప్రభుత్వ హైస్కూల్‌లో, 12వ డివిజన్‌లో భగత్‌నగర్‌లోని శివాలయం వద్ద, 14వ డివిజన్‌లో రాజీవ్‌పార్కు, 16వ డివిజన్‌లో పద్మనగర్ పార్కు, 18వ డివిజన్‌లో పాత గ్రామ పంచాయతీ కార్యాలయంలో, 20వ డివిజన్‌లో పాత గ్రామ పంచాయతీ కార్యాలయం, 22వ డివిజన్‌లో బుద్ధ చౌరస్తా, రోడ్డు నంబర్ 10లో, 24వ డివిజన్‌లో నిమ్మకాయల గోదాం వద్ద, 26వ డివిజన్‌లో గాంధీ స్కూల్, 28వ డివిజన్‌లో అశోక్‌నగర్ ప్రభుత్వ స్కూల్, 30వ డివిజన్‌లో మారుతీనగర్ జెండా చౌరస్తా వద్ద నిర్వహించనున్నారు. ఈనెల 22న ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు 31వ డివిజన్‌లో కేఈఎస్ గార్డెన్‌లో, 33వ డివిజన్‌లో గోదాంగడ్డ ప్రభుత్వ స్కూల్, 35వ డివిజన్‌లో ప్రభుత్వ హైస్కూల్, 37వ డివిజన్‌లో సత్యనారాయణ స్వామి దేవాలయం, 39వ డివిజన్‌లో బత్తుల వెంకన్న పార్కు, 41వ డివిజన్‌లో వావిలాలపల్లి హనుమాన్ దేవాలయం, 43వ డివిజన్‌లో మెమోరియల్ క్లబ్ సంజీవయ్య, 45వ డివిజన్‌లో కృష్ణ మందిర్ చౌరస్తా, 47వ డివిజన్‌లో మధు గార్డెన్, 49వ డివిజన్‌లో గురుద్వారా దేవాలయం, 51వ డివిజన్‌లో మర్వాడీ దేవాలయం, 53వ డివిజన్‌లో మహిళా డిగ్రీ కళాశాల సమీపంలో, 55వ డివిజన్‌లో హనుమాన్ దేవాలయం, 57వ డివిజన్‌లో మహాశక్తి దేవాలయం, 59వ డివిజన్‌లో జ్యోతినగర్ పోస్టాఫీస్ వద్ద నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు 32వ డివిజన్‌లో గిద్దెపెరుమాండ్ల దేవాలయం సమీపంలోని ప్రభుత్వ స్కూల్‌లో, 34వ డివిజన్‌లో గోదాంగడ్డలోని నియర్ రఘుపతిరెడ్డి క్లినిక్, 36వ డివిజన్‌లో నియర్ పారమిత స్కూల్, 38వ డివిజన్‌లో రాంనగర్ ప్రభుత్వ స్కూల్, 40వ డివిజన్‌లో గుండ్ల హనుమాన్ దేవాలయం, 42వ డివిజన్‌లో మున్సిపల్ పార్కు, 44వ డివిజన్‌లో సత్యసాయిబాబా దేవాలయం, 46వ డివిజన్‌లో షాదీఖాన ఫంక్షన్ హాల్, 48వ డివిజన్‌లో మైసమ్మ దేవాలయం, 50వ డివిజన్‌లో గణేశ్‌నగర్ రేషన్ షాపు, 52వ డివిజన్‌లో మహారాజా స్వీట్ హౌస్ సమీపంలో, 54వ డివిజన్‌లో రైతుబజార్ వద్ద, 56వ డివిజన్‌లో సాయిబాబా దేవాలయం సమీపంలో, 58వ డివిజన్‌లో కేడీఆర్ పార్కు, 60వ డివిజన్‌లో సంతోషిమాత దేవాలయం సమీపంలో వార్డు సభలు నిర్వహించనున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న యాదవ కులస్తులు

మానకొండూర్ రూరల్, జనవరి 19: ఈదుల గట్టాపల్లిలో పేద కుటుంబానికి చెందిన గోపాల శ్రీకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందగా, బాధిత కుటుంబానికి గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. కరీంనగర్‌లో డ్రైవర్‌గా పని చేస్తున్న గోపాల శ్రీకాంత్, ఈ నెల 6న పని ముగించుకొని బైక్‌పై ఇంటికి వస్తుండగా, బొమ్మకల్ చౌరస్తా సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. అడ్డుగా వచ్చిన కుక్కను తప్పించబోయి డివైడర్‌ను ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం కరీంనగర్ దవాఖానలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఈ నెల 15న శ్రీకాంత్ మృతిచెందాడు. ఇంటికి పెద్దదిక్కుగా ఉన్న శ్రీకాంత్ మృతిచెందడంతో కుటుంబ సభ్యుల దయనీయ పరిస్థితిని చూసి చలించిన గ్రామ యాదవ కులస్తులు ఆదివారం రూ. 25 వేలు అందజేశారు. పేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. కార్యక్రమంలో యాదవ కులస్తులు, గ్రామస్తులు ఉన్నారు.

సీపీఎం బైక్ ర్యాలీ

హుజూరాబాద్ టౌన్, జనవరి 19: ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లాలో జరిగే సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలో సీపీఎం నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొప్పుల శంకర్, సహాయ కార్యదర్శి కదిరే రమేశ్, దాట్ల రత్నాకర్, రాచపల్లి శంకర్, లింగయ్య, మాట్ల చిరంజీవి, రవి, మహేశ్, వెంకటేశ్, తిరుపతి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

‘బెల్ట్’ జోరు.. ప్రజలు బేజారు

- జమ్మికుంటలో పబ్లిక్‌గా తాగుతున్న మందుబాబులు
- ‘మామూలు’గా తీసుకుంటున్న అధికారులు
- మద్యం మత్తులో రోడ్ల మీదనే కొట్లాటలు
- పట్టించుకోని అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు

జమ్మికుంటలో బెల్ట్ షాపుల జోరు... ప్రజలను బేజారు చేస్తున్నది. గల్లీ.. వాడకో బెల్ట్ షాపు నడుస్తుండగా, మందుబాబులు బహిరంగ ప్రదేశాల్లోనే మద్యం తాగుతున్నారు. మద్యం మత్తులో రోడ్ల మీదనే తన్నుకుంటున్నారు. తాజాగా ఇటీవల ఓ బెల్ట్ షాపు వద్ద ఒక్క ఆమ్లెట్ కోసం మూడు వర్గాలు.. నలభై మంది యువకులు నడిరోడ్డు మీద ఇనుప రాడ్లు.. సీసాలు పట్టుకుని దాడులు చేసుకున్న ఘటన కలకలం రేపుతున్నది. ఇంత జరుగుతున్నా అధికారులు ‘మామూలు’గా తీసుకుంటున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

జమ్మికుంట, జనవరి 19: మున్సిపల్ పరిధిలో 30 వార్డులున్నాయి. అందులో గల్లీకో బెల్ట్ షాపు ఉంది. ముఖ్యంగా కిరాణా షాపులు, ప్రధాన రహదారుల్లోని హోటల్స్, బిర్యానీ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఇష్టానుసారంగా ‘బెల్ట్’ నిర్వహణ జరుగుతున్నది. అలాగే మండలంలోని 20 గ్రామాల్లో వాడకో ‘బెల్ట్’ షాపులు నడుస్తున్నాయి. వందల కొద్దీ బెల్ట్ షాపులన్నీ వైన్ షాపు నిర్వాహకుల కనుసన్నల్లో రన్ చేస్తున్నారు. బెల్ట్ షాపుల నిర్వహణంతా దాదాపు యువత చేతుల్లో ఉంది. ఇక అక్కడ తాగేవాళ్లంతా ఎక్కువగా యువతే. ఇంకేముందు పగలు లేదు.. రాత్రి లేదు.. 24/7 బెల్ట్ షాపుల్లోనే సమయాన్ని వెచ్చిస్తున్నారు. ఇక తాగిన తర్వాత గొడవలకు అంతేలేదు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం.. సాధారణ పౌరులను ఇబ్బందులకు గురి చేయడం సర్వ సాధారణమైందనే ఆరోపణలున్నాయి. నేరాలు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయి.

ఫ్యాక్షన్‌ను తలదన్నేలా

ప్రధాన రహదారి.. ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఎక్కువగా తిరిగే ప్లేసుల్లో బెల్ట్ షాపులకు అడ్డూఅదుపే లేదు. వైన్ షాపులను మించి నడుస్తున్నాయి. మోత్కులగూడెం చౌరస్తా సమీపంలోని ఓ బిర్యానీ, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో బెల్ట్ షాపులను అధికారుల అండదండలతో రన్ చేస్తున్నారు. హుజూరాబాద్–జమ్మికుంట ప్రధాన రహదారి రోడ్డుపై వాహనాలు నిలుపుతున్నారు. రోడ్ల మీదనే తాగుతున్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రమాదాలూ జరుగుతున్నాయి. గత సోమవారం ఓ ఆమ్లెట్ కోసం వచ్చిన మందుబాబులకు ఫాస్ట్‌ఫుడ్/బెల్ట్ షాపు నిర్వాహకుల మధ్య దాడులు, ప్రతిదాడులు జరిగాయి. జరిగిన ఘటనలో ఇనుపరాడ్లు, మద్యం ఖాళీ సీసాలు పట్టుకుని వీరంగం సృష్టించారు. ఒక్క మాటలో చెప్పాలంటే నలభై మంది వరకు ఆకతాయిలు ఫ్యాక్షన్‌ను తలదన్నేలా రెండు గంటల పాటు వీరంగం చేశారు. పెద్ద సంఖ్యలో వచ్చిన పోలీసులు లాఠీలకు పనిచెబితే కానీ, పరిస్థితులు అదుపులోకి రాలేదు.

దాడులు చేసుకుంటున్న మందుబాబులు(ఫైల్)

ప్రతి షాపు నుంచి మామూళ్లు..?

అధికారులకు ప్రభుత్వం నెలవారీ వేతనాలు అందిస్తున్నది. కారణాలేవైనా.. జీతాలు ఆలస్యంగా వస్తుంటాయి. కానీ, మద్యం, బెల్ట్ షాపుల నుంచి వచ్చే నెలవారీ మామూళ్లు నెలలో ఒకటో తారీఖునే అందుతున్నట్లు సమాచారం. దీంతో అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. టార్గెట్ల పేరిట బెల్ట్ షాపులను నడిపించుకునేందుకు ప్రోత్సహిస్తున్నట్లు తెలిసింది. ప్రతి షాపులో నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు సాగుతున్నాయి. అధికారులు, సిబ్బంది పనితీరుపై అనేక విమర్శలున్నాయి. ఇప్పటికైనా అధికారులు మామూళ్ల మత్తు వీడాలని ప్రజలు కోరుతున్నారు. ‘బెల్ట్’లు తీయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేస్తున్నారు.

హాస్టళ్లలో ఫిర్యాదుల పెట్టెలు ఏర్పాటు చేయాలి

కలెక్టరేట్, జనవరి 19 : జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో ఫిర్యాదుల పెట్టెలు ఏర్పాటు చేయాలని సంక్షేమ హాస్టళ్ల విద్యార్థుల పోషక కమిటీ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఆదివారం నగరంలోని భగత్‌నగర్‌లో గల ఆసంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి జన్నూతల రాజయ్య పాల్గొని మాట్లాడారు. గత కొద్ది నెలలుగా హాస్టళ్లలో జరుగుతున్న వరుస ఘటనల నేపథ్యంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు నేరుగా చెప్పలేకపోతున్నారని తెలిపారు. ఫిర్యాదుల పెట్టెలు ఏర్పాటు చేస్తే తమ ఇబ్బందులను నేరుగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశముంటుందన్నారు. సమావేశంలో కమిటీ ప్రతినిధులు రాములు, కూరపాటి వెంకటేశం, మల్లికుదుర్ల దుర్గాప్రసాద్, దర్శనాల మహేశ్‌కుమార్, పెండ్యాల శ్రీరాములుతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతో మద్దతు ధర

తెలంగాణచౌక్, జనవరి19: ఐక్య పోరాటాలతో పండించిన పంటలకు మద్దతు ధర సాధించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయం ముకుందలాల్ మిశ్రా భవనంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్మిక, కర్షక మైత్రి దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్మిక, కర్షక హక్కులను సాధించే వరకు పోరాటాలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాజు, నాయకులు శ్రీనివాస్, రాజమణి, రవి పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణం కోసం అఖిలపక్ష సమావేశం

గన్నేరువరం, జనవరి 19: మండలంలోని మైలారం మైసమ్మ గుట్ట నుంచి కరీంనగర్‌లోని సప్తగిరి కాలనీ శ్మశాన వాటిక వరకు మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలని బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ కోరారు. మండలకేంద్రంలో ఆదివారం గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బ్రిడ్జి నిర్మాణం చేపడితే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంప వెంకన్న, బీజేపీ మండలాధ్యక్షుడు తిప్పర్తి నికేష్, సీపీఐ మండల కార్యదర్శి కాంతాల అంజిరెడ్డి, నాయకులు వీరయ్య, సత్తయ్య, పుల్లెల రాము, వరాల సతీశ్, మర్రి వెంకటమల్లు, గువ్వ పరశురాములు, సుధాకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

సౌత్ ఇండియా సైన్స్ ఫెస్టివల్‌కు మానేరు విద్యార్థిని

ఎంపికైన విద్యార్థినిని అభినందిస్తున్న మానేరు విద్యా సంస్థల అధినేత కడారి అనంతరెడ్డి

కొత్తపల్లి, జనవరి 19 : పుదుచ్చేరిలోని ఓల్డ్ పోర్టులో ఈనెల 21 నుంచి 25 వరకు జరుగనున్న సౌత్ ఇండియా (దక్షిణ భారతస్థాయి) సైన్స్ ఫెస్టివల్‌కు కరీంనగర్‌లోని మానేరు విద్యా సంస్థలకు చెందిన విద్యార్థిని అర్హా యుస్రా ప్రదర్శన ఎంపికైనట్లు మానేరు విద్యాసంస్థల ప్రిన్సిపాల్ జి. సరితారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి ఆదివారం అభినందించారు. అర్బన్ ఎఫిషియన్సీ టాయిలెట్స్‌పై విద్యార్థిని తన మేధస్సుకు పదును పెట్టి ఎంతో అద్భుతంగా ప్రాజెక్టు చేసిందని, గణిత సూత్రాల ఆధారంగా అతి తక్కువ స్థలంలో టాయిలెట్స్‌ను ఎలా నిర్మించాలో చేసి చూపించడం అభినందనీయమని కొనియాడారు. సౌత్ ఇండియా స్థాయిలో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి ప్రథమ బహుమతిని సాధించాలన్నారు.

ప్రతిభా పురస్కారాలు ప్రదానం

కమాన్‌చౌరస్తా, జనవరి 19 : విభిన్న రంగాల్లో సమాజానికి సేవ చేస్తున్న ప్రముఖులను గుర్తించి వారిని సత్కరిస్తూ ప్రోత్సాహం అందించడంలో ఆర్యాణి సకల కళా వేదిక ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందని శతాధిక గ్రంథ ప్రచురణ కర్త భవానీ సాహిత్య వేదిక అధ్యక్షుడు వైరాగ్యం ప్రభాకర్ పేర్కొన్నారు. కరీంనగర్‌లోని ఫిలింభవన్‌లో ఆదివారం దూడపాక శ్రీధర్ అధ్యక్షతన జరిగిన శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక సంక్రాంతి ప్రతిభా పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరాగ్యం ప్రభాకర్ హాజరై, గౌతమేశ్వర సాహితీ సేవా సంస్థ ప్రచురించిన ‘ఇంతకీ నువ్వెవరు’ కవితా సంకలనాన్ని ఆవిష్కరించారు. జ్యోతిష, వాస్తు, పౌరోహిత్యం, చిందు యక్షగానం, సాహిత్యం తదితర రంగాల్లో విశిష్ట సేవలందించిన 73 మంది ప్రముఖులకు సంక్రాంతి ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ దీక్షితుల సుబ్రహ్మణ్యం, ఓమర్ ఎజాస్ ఖాన్, పొర్ల వేణుగోపాలరావు, కళాధరరావు, బుర్ర లక్ష్మీనారాయణ, కుంచాల లావణ్య, అరిసెనపల్లి శ్రీనివాస్, ముప్ప హరీశ్‌కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

హుజూరాబాద్ టౌన్, జనవరి 19: ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బీ రాజయ్య కోరారు. పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. త్వరలో నిర్వహించబోయే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వేల్పుల ప్రభాకర్, పాండారి, నరసయ్య, సమ్మిరెడ్డి, బోడ మల్లయ్య, మండల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రీడా సామగ్రి అందజేత

రామడుగు, జనవరి 19 : మండలంలోని దేశరాజ్‌పల్లిలో వాలీబాల్ టోర్నమెంట్ జరుగుతుండగా, దేశరాజ్‌పల్లి గ్రామానికి చెందిన క్రీడాకారులకు మండల యువజన నాయకుడు అనుపురం పరశురాంగౌడ్ వాలీబాల్ పోల్స్‌తో పాటు నెట్, బాల్స్ తదితర సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా పరశురాంగౌడ్‌కు క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ యువజనులు పూరెల్ల రాజశేఖర్‌గౌడ్, మామిడ దిలీప్‌కుమార్, మాదం శివ, రమేశ్, మునీందర్, సాయితేజ, సతీశ్, క్రీడాకారులు రాజశేఖర్, మధు, అజయ్, ప్రవీణ్, శిశ ఉన్నారు.

చిగురుమామిడి వాసికి కరాటేలో ఇంటర్నేషనల్ డిప్లొమా

చిగురుమామిడి, జనవరి 19: మండల కేంద్రానికి చెందిన డాక్టర్ బొల్లి ఐలయ్య జపాన్ కరాటే ఇంటర్నేషనల్ డిప్లొమా అందుకున్నారు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన ఇంటర్నేషనల్ ట్రైనింగ్ క్యాంపులో ఇంటర్నేషనల్ గ్రాండ్ మాస్టర్ ఈముర షిహాన్, తనియమ షిహాన్ డిప్లొమా సర్టిఫికెట్ ప్రదానం చేశారు. అమెరికా, రష్యా, న్యూజిలాండ్, జపాన్, శ్రీలంక, ఆస్ట్రేలియా, తదితర దేశాలకు చెందిన సుమారు 2 వేల మంది బ్లాక్ బెల్ట్ మాస్టర్లు, విద్యార్థులు హాజరైన ఈ క్యాంపులో, ఐలయ్య ఇంటర్నేషనల్ కరాటే డిప్లొమా సర్టిఫికెట్ అందుకోవడంపై మాజీ ఎంపీపీ కొత్త వినీతాశ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకుడు ఆకవరం శివప్రసాద్, డార్విన్ స్కూల్ కరస్పాండెంట్ సమ్మిరెడ్డి, భాను తేజ, రవితేజ హర్షం వ్యక్తం చేశారు.

రెండు బైక్‌లు ఢీ: ఒకరికి తీవ్రగాయాలు

వీణవంక, జనవరి 19: రెడ్డిపల్లి గ్రామంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో పోతుల అజయ్ అనే యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు.. మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పోతుల అజయ్ ఆదివారం తన ద్విచక్ర వాహనంపై కొత్తపల్లి వైపు బయలుదేరాడు. ఈ క్రమంలో ముందు వెళ్తున్న ఘన్ముక్ల గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు సడెన్‌గా బ్రేక్ వేయడంతో రెండు వాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో పోతుల అజయ్ కిందపడగా తీవ్రగాయాలయ్యాయి. వెంటనే జమ్మికుంటకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

క్రీడాకారులకు జెర్సీల పంపిణీ

క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలను అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పెసరి రాజమౌళి

రామడుగు, జనవరి 19 : మండలంలోని గోపాల్‌రావుపేటలో రామడుగు ప్రీమియర్ లీగ్ సీజన్ 4లో భాగంగా క్రికెట్ పోటీలు జరుగుతుండగా, ఆదివారం రామడుగు రాయల్స్ క్రికెట్ క్రీడాకారులకు బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి సుమారు రూ.10వేల విలువైన 20 జెర్సీలను సమకూర్చారు. వాటిని బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పెసరి రాజమౌళి క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెర్సీలను సమకూర్చిన జితేందర్‌రెడ్డితో పాటు రాజమౌళికి క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

హోరాహోరీగా డాక్టర్స్ క్రికెట్ లీగ్

విద్యానగర్, జనవరి 19: నగరంలోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఐఎంఏ కరీంనగర్ ప్రెసిడెంట్ కప్ పేరిట నిర్వహించిన డాక్టర్స్ క్రికెట్ లీగ్ పోటీలు ఆదివారం హోరాహోరీగా జరిగాయి. పోటీల్లో రేనే రాక్ స్టార్స్, రోహన్ రేంజర్స్, లైఫ్‌లైన్ లెజెండ్స్, సన్‌రైజర్స్, ఆదర్శ దివాస్, కేసీ సూపర్ క్వీన్స్ ఆరు జట్లు పాల్గొనగా, నాలుగు పురుషులు, రెండు మహిళల జట్లు తలపడ్డాయి. తొలి రౌండ్‌లో బంగారి స్వామి సారథ్యంలోని రేనే రాక్ స్టార్స్ జట్టు రోహన్ రేంజర్స్‌పై 17 పరుగుల తేడాతో విజయం సాధించింది. రేనే రాక్ స్టార్స్ జట్టు 12 ఓవర్లలో 128 పరుగులు సాధించారు. చేధనలో డాక్టర్ ఎనమల్ల నరేశ్ సారథ్యంలోని రోహన్ రేంజర్స్ జట్టు 111 పరుగులే సాధించింది. కాగా, ఆల్ రౌండ్ ప్రదర్శనకు డాక్టర్ చీటీ కార్తీక్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ దక్కింది. డాక్టర్ చేతన నేతృత్వంలోని మహిళా ఆదర్శ దివాస్, డాక్టర్ శ్రీలక్ష్మి నేతృత్వంలోని కేసీ సూపర్ క్వీన్స్ జట్లు తలపడగా, మహిళల ఆదర్శ దివాస్ టీమ్ ప్రెసిడెంట్ కప్‌ను గెలుచుకుంది. విజేతలకు ట్రోఫీలను ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎనమల్ల నరేశ్, ఎలెక్ట్ తానా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అరుణ్ కటారి, సీనియర్ డాక్టర్ మోహన్ రెడ్డి అందజేశారు. అలాగే జ్ఞాపికలు, ట్రోఫీలను డాక్టర్ ప్రదీప్, డాక్టర్ నవీన్, డాక్టర్ విజయ్, డాక్టర్ భాగ్యరెడ్డి, డాక్టర్ జగన్ మోహన్ రావు, డాక్టర్ తిరుపతి అందజేశారు. ఈ కార్యక్రమంలో హనీ సెక్రటరీ డాక్టర్ ఎస్ నవీన్ కుమార్, కోశాధికారి డాక్టర్ సీహెచ్ విజయ్ కుమార్, స్పోర్ట్స్ కమిటీ బాధ్యులు, డాక్టర్స్ పాల్గొన్నారు.

ట్రోఫీతో విజేత జట్టు రేనే రాక్‌స్టార్స్

వాకర్స్ అసోసియేషన్ వార్షికోత్సవం

కార్పొరేషన్, జనవరి 19: హుస్నాబాద్ నియోజకవర్గంలోని సముద్రం గండి ప్రాంతంలో కరీంనగర్ కశ్మీర్ గడ్డ (ఉమెన్స్ కాలేజ్) వాకర్స్ అసోసియేషన్ 24వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రతి రోజు ఉదయం వాకింగ్ చేస్తూ ఆరోగ్యం కాపాడుకుంటూనే, కుల మతాలకు అతీతంగా కష్ట సుఖాలను పంచుకోవడం ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో కశ్మీర్ గడ్డ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభం

కార్పొరేషన్, జనవరి 19: నగర పాలక సంస్థ పరిధిలోని శివారు డివిజన్లకు మంచినీటి సరఫరా కోసం అమృత్ పథకం కింద రేకుర్తిలోని గుట్టపై చేపడుతున్న నూతన రిజర్వాయర్ పనులను స్థానిక కార్పొరేటర్లు ఏదుర్ల రాజశేఖర్, సుధగోని మాధవీ కృష్ణగౌడ్ ఆదివారం ప్రారంభించారు. బల్దియాలో గతంలో విలీనమైన గ్రామాల్లో డివిజన్ల ప్రజలకు మంచినీటి